సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
SK1 one NEWS HD
సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 137 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 06-08-2026

# నాకు 8 సెకన్‌లలో నిద్రపడుతుంది.

ఎన్డీయే రాజ్యసభ సభ్యులతో ప్రధాని మోదీ

జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది: మోదీ



ఎన్డీయే నుంచి కొత్తగా రాజ్యసభ కు ఎన్నికైన ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పలు కీలక సూచనలు చేశారు. బుధవారం పార్లమెంట్ సమావేశాలకు ముందు అల్పాహారం సందర్భంగా

## సీజేపీ' రాజకీయ పార్టీగా మారబోదు..



దేశవ్యాప్తంగా యువత, విద్యార్థుల సమస్యలపై వినూత్న రీతిలో పోరాడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ ని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ పార్టీగా మార్చే ఆలోచన లేదని దాని వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.ఇవాళ మహారాష్ట్రలోని మిగతా 2లో

## విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్



విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## బాబూ.. రైతుల ఆత్మహత్యలు

# కనిపించడం లేదా?

- ఏపీలో చంద్రబాబు పాలనలో విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు
- ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు.



ఏపీలో చంద్రబాబు పాలనలో విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర లేక పొగాకు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు.వైఎస్ జగన్ బుధవారం తూర్పు గోదావరి జిల్లాలోని దేవరపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా పొగాకు యార్డులో రైతులను పరామర్శించి.. కొనుగోలు కేంద్రం వారితో ముఖాముఖి అయ్యారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో





## సింగరేణికి రూ.54 వేల కోట్లు ఎందుకు ఇవ్వడం లేదు?

- సీఎం రేవంత్‌ను ప్రశ్నించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- ప్రధానిపై పోస్టులు.. డీసీపీ బదిలీపై ఆగ్రహం
- సింగరేణికి కేంద్రం సంపూర్ణ సహకారం
- సింగరేణి సంస్థకు రావాల్సిన రూ.54 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

సింగరేణి సంస్థకు రావాల్సిన రూ.54 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి మిగతా 2లో

## మోడీని తిడితే కేసులు పెట్టారా? కానీ

# ఆ పని మేము చేశాం

- ప్రధాని నరేంద్ర మోడీని తిడితే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక్క కేసు అయినా పెట్టారా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.
- అదే మా ప్రభుత్వం కేసు ఫైల్ చేసిందని అన్నారు.
- నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధాని మోడీకి సంబంధించి పలు నకిలీ వార్తలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం అయ్యాయి.
- బుధవారం ఉదయం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో సీఎం భేటీ అయ్యారు.
- తెలంగాణకు సంబంధించిన పర్యావరణ అనుమతులు, అటవీ సంరక్షణ, ప్రజా ప్రాధాన్యత కలిగిన అభివృద్ధి ప్రాజెక్టులతో సహా తెలంగాణకు సంబంధించిన కీలక అంశాలకు సంబంధించిన వినతి పత్రం సమర్పించారు.



ప్రధాని నరేంద్ర మోడీని తిడితే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక్క కేసు అయినా పెట్టారా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అదే మా ప్రభుత్వం కేసు ఫైల్ చేసిందని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ నేతలు కూడా ఇతర పార్టీ నేతల్నీ అసభ్యంగా దూషిస్తున్నారని, కాక్రోచ్ జనతా పార్టీని, విద్యార్థులను బీజేపీ నేతలు సహ్యంగా దూషించారన్నారు. అధికారిని బదిలీ చేయడం ప్రభుత్వానికి ఉన్న విచక్షణాధికారం అన్నారు.నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధాని మోడీకి సంబంధించి పలు నకిలీ వార్తలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం అయ్యాయి. వీటిని కేంద్రం ఎప్పటికప్పుడు ఖండిస్తూనే వచ్చింది. ఈ క్రమంలోనే మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా వంటి మాధ్యమాల్లో ప్రధానిపై ఏఐ జనరేటెడ్ వీడియోలు, అభ్యంతరకర కంటెంట్ ప్రసారమవుతోందని హైదరాబాద్‌కు చెందిన మిగతా 2లో

## సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో

# రేవంత్ కుమ్మక్కయ్యారా?



- నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదు: హరీశ్ రావు
- సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్
- దీనిపై రేవంత్ నోరు విప్పాలని డిమాండ్
- తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు

కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్) ప్రాజెక్టుకు చెందిన మిగతా 2లో

## ప్రపంచ డిజిటల్ ఎకానమీలో

# ఏపీ యువత భాగస్వామ్యం కావాలి



- అక్టోబర్‌లో నోటిఫికేషన్.. డిసెంబర్‌లో పరీక్షలు
- విశాఖలో పీవీ సింధు అకాడమీకి శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్
- విశాఖలో పీవీ సింధు స్పోర్ట్స్ అకాడమీకి శ్రీకారం
- భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం నూతన ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్ నౌ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), డిజిటల్ సేవలు, సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా విశాఖపట్నం ఆవిర్భవించడాన్ని ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ తోడ్పాటును అందిస్తోందన్నారు.సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నాణ్యమైన ఉపాధిని సృష్టించడం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి చేయడం, ఏపీ యువత ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగమయ్యేలా చేసే ఒక సంపూర్ణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. మిగతా 2లో



## శ్రీరాముడిపై ప్రకాశ్ రాజ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు

- హిందూ దేవుళ్లపై అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు
- నోటికొచ్చినట్టు వ్యాఖ్యానించడం సరికాదన్న భానుప్రకాశ్ రెడ్డి
- హిందూ దేవుళ్లను నిందిస్తే తోలు తీస్తామని హెచ్చరిక

సామాజిక మాధ్యమాల్లో హిందూ దేవుళ్లను లక్ష్యంగా చేసుకుని అభ్యంతరకర పోస్టులు పెడుతున్న వారిపై, అలాగే సినీ నటుడు ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు సైబర్ సెల్ డీజీ రవిశంకర్‌కు మిగతా 2లో

## జైలుకు పంపిస్తారు...

# 4 నెలలు వెళ్లి వద్దాం



- ఏపీ మాజీమంత్రి కొడాలి నాని మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.
- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా జైలుకు పంపిస్తారని...దానికి సిద్ధంగా కార్యకర్తలు ఉండాలని పిలుపునిచ్చారు.
- త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎవరు భయపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.

ఏపీ మాజీమంత్రి కొడాలి నాని మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా జైలుకు పంపిస్తారని...దానికి సిద్ధంగా కార్యకర్తలు ఉండాలని పిలుపునిచ్చారు. మిగతా 2లో

## సింగరేణికి రూ.54 వేల కోట్లు ఎందుకు ఇవ్వడం లేదు?

జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి తెలంగాణలో లేదా? అక్కడ కార్మికులు తెలంగాణ ప్రజలు కారా అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. మంగళవారం ఢిల్లీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. సింగరేణికి బకాయిలు చెల్లించే వరకు కార్మిక సంఘాలు పోరాడాలని, ప్రభుత్వం మెడలు వంచైనా ఆ నిధులను వసూలు చేస్తామని స్పష్టం చేశారు. తనపై విమర్శలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, కేటీఆర్.. ఎవరి హయాంలో సింగరేణికి నష్టం జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే సింగరేణికి మూడో కోల్ బ్లాక్ (మణుగూరు పీకేఓసీ--2 డిప్‌సైడ్ బ్లాక్) దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో సింగరేణిని దోచుకునేందుకు యత్నించారని, కేసీఆర్, రేవంత్‌రెడ్డిల హయాంలోనే రూ.54 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వ ప్రోత్సాహంతోనే వేలంలో కొత్త బ్లాక్‌లు పొందుతూ సంస్థ భవిష్యత్‌కు ఊపిరి అందుతోందన్నారు. పీఎం మోదీ, ఆయన తల్లిపై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు పెట్టడంపై బీజేపీ నేత సాయికిరణ్ ఫిర్యాదు చేయగా, హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. అయితే, ఈ కేసులో 'మెటా'ఇండియా హెడ్‌కు నోటీసులు ఇచ్చారన్న కారణంతో కేసు నమోదు చేసిన డీసీపీ అరవింద్ బాబును రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసి వేధింపులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఢిల్లీ నుంచి రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తం చేయడంతోనే ఈ బదిలీ జరిగిందని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారుల బదిలీలు 'మ్యూజికల్ చైర్'ఆటలా మారాయని, రెండేళ్లలో 44 సార్లు అధికారులను మార్చడం వల్ల వారిలో ఆందోళన నెలకొందన్నారు.

## సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన మన రాష్ట్రానికి వెంటనే 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నది యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీలు కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు.తమ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సమ్మక్క సాగర్ 47 టీఎంసీల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కేంద్ర అనుమతులు తీసుకొచ్చామని హరీశ్ రావు గుర్తుచేశారు. ఆఖరికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గానికి కూడా ఫలాలు అందించే ఈ నీటి కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వదులుకుంటుందని ప్రశ్నించారు. చంద్రబాబు మళ్లీ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాయడమే కాకుండా బోర్డు సమావేశాల్లో పాత అనుమతులను రద్దు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబును ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈనెల(ఆగస్టు) 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని +=వీదీ సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే +=వీదీ అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు.తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.తెలంగాణకు తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందని హరీశ్ ఆరోపించారు. రాష్ట్రానికి ద్రోహం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. గురు దక్షిణ చెల్లించడం కోసం రేవంత్ మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం ఉందని విమర్శించారు. నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు రద్దు చేయడమంటే సగం తెలంగాణకు అన్యాయం చేయడమే అని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పాలనలో కృష్ణా జలాలను కూడా సరిగా వాడటం లేదని మాజీ మంత్రి విమర్శించారు. గోదావరిపై ఉన్న నీళ్లను ఎత్తిపోయడం లేదన్నారు. తెచ్చిన అనుమతులు కూడా ఇప్పుడు రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సమ్మక్క బ్యారేజీకి అనుమతి ఇవ్వొద్దని ఏపీ చెబితే వీదీలో పెట్టారని మండిపడ్డారు. బనకచర్ల, మల్లన్నసాగర్ కడతారు కానీ.. సమ్మక్క బ్యారేజీ ఎందుకు వద్దని హరీశ్ రావు ప్రశ్నించారు.

## శ్రీరాముడిపై ప్రకాశ్ రాజ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు

ఫిర్యాదు చేశారు. మొత్తం 57 మందికి సంబంధించిన వివరాలను సైబర్ పోలీసులకు అందజేశారు. డీజీకి ఫిర్యాదు చేసిన బృందంలో టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డితో పాటు ఇతర బీజేపీ నేతలు వల్లూరు జయప్రకాశ్, షేక్ బాజీ, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.ఈ సందర్భంగా భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... హిందూ సంస్కృతి, సాంప్రదాయాలలో శ్రీరామచంద్రుడిని ఆరాధ్య దైవంగా, లక్ష్మీదేవి, సరస్వతి, సీతాదేవిలను పవిత్ర మాతృమూర్తులుగా భావించి పూజిస్తామని గుర్తుచేశారు. కానీ కొందరు వ్యక్తులు నెట్టింట హిందూ దేవతామూర్తులను ఉద్దేశించి అసభ్యకర రీతిలో నోటికొచ్చినట్లు వ్యాఖ్యానించడం సహించరానిదని మండిపడ్డారు. ముఖ్యంగా నటుడు ప్రకాశ్ రాజ్ శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. దమ్ము, ధైర్యం ఉంటే ఇతర మతాల్లో జరిగే అన్యాయాలపై మాట్లాడాలని సవాల్ విసిరిన ఆయన... హిందూ దేవుళ్లను నిందిస్తే 'తోలు తీస్తాం, వదిలేది లేదు' అని హెచ్చరించారు. అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సైబర్ పోలీసులను డిమాండ్ చేశారు.

## జైలుకు పంపిస్తారు...4 నెలలు వెళ్లి వద్దా

త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎవరు భయపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కొంతమందిని జైలుకు కూడా పంపిస్తారని...అవసరమైతే జైలుకు వెళ్లి నాలుగు నెలల్లో బయటకు వద్దామని వెల్లడించారు. ఈ విషయంలో ఎవరు అధైర్య పడకూడదని... నిత్యం పార్టీ, జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఎక్కడా ఏకగ్రీవం కాకుండా చూసుకోవాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు వివరించారు. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అందరూ పని చేయాలని కోరారు.మాజీ మంత్రి కొడాలి నాని ఆధ్వర్యంలో టౌన్ హాల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడారు. కొబ్బరికాయ కొట్టడం తప్ప చంద్రబాబు చేసిందేమీ లేదని భోగాపురం ఇష్యూపై సంచలన వ్యాఖ్యలు చేశారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణంలో చంద్రబాబు పాత్ర ఏంటని నిలదీశారు. ఎన్నికలకు ముందు శంకుస్థాపన చేసి ప్రకటనలు ఇవ్వడం తప్ప ఆయన చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే రూ.1000 కోట్లతో స్థల సేకరణ పూర్తి చేశామని వివరించారు. మూడు గ్రామాల ప్రజలను గౌరవంగా తరలించి, జీఎంఆర్ కు కాంట్రాక్టు ఇచ్చి పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపణలు చేశారు. ఇప్పుడు భారీ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించి, ప్రాజెక్టు క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు కొడాలి నాని.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్‌సీపీ మాజీ మంత్రి కొడాలి నాని తీవ్ర విమర్శలు చేశారు. డీఎస్సీ స్కాం కేసులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ.. స్పోర్ట్స్ కోటాలో అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని, పేకాట ఆడిన వారికి బ్రిడ్జి గేమ్ పేరుతో ఉద్యోగాలు కల్పించారని ఆయన అన్నారు. అయితే, ఈ కేసులో చంద్రబాబుకు ఏడు సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు.అలాగే, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విషయంపై కొడాలి నాని విమర్శలు గుప్పించారు. ఎన్నికల నోటిఫికేషన్ రానున్న సమయంలోనే చంద్రబాబు శంకుస్థాపన చేశారంటూ, దీనికి సంబంధించి పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం తప్ప ఎలాంటి భూసేకరణ చేయలేదు. అలాగే, రూ.5,500 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ భోగాపురం ఎయిర్‌పోర్టును నిర్మించగా.. జీఎంఆర్‌కు చంద్రబాబు ప్రభుత్వం ఐదు పైసలు కూడా ఇవ్వలేదు?. కానీ తానే కట్టానంటూ చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నాడు. అయితే, భూసేకరణ కోసం వైఎస్ జగన్ ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని పేర్కొన్నారు.

## హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే... ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఈ అంశంపై ఇరాన్‌తో చర్చలు సాగుతున్నాయని తెలిపారు. అయితే ఇరాన్ మాత్రం అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం చేసింది. దీంతో ఇరు దేశాల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా మారాయి.ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. హార్ముజ్ జలసంధి అంశంలో త్వరలోనే నిర్ణయం వస్తుందని చెప్పారు. "జలసంధిని వెంటనే తెరవాలి. ఒకటి రెండు రోజుల్లోనే పరిణామాలు స్పష్టమవుతాయి. లేకపోతే ఇరాన్ తీవ్ర మూల్యం చెల్లించాల్సి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు.అంతకుముందు వైట్ హౌస్‌లో కూడా ట్రంప్ ఇదే అంశంపై మాట్లాడారు. ఇరాన్‌కు ఇది చివరి అవకాశం అని పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధిని తెరవడంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు.అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ వెంటనే ఖండించింది. ప్రస్తుతం అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తెలిపారు. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మినహా చర్చల బృందంలోని సభ్యులంతా ఇరాన్‌లోనే ఉన్నారని వెల్లడించారు.దీనిపై ట్రంప్ సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో స్పందించారు.

# మోడీని తిడితే కేసులు పెట్టారా? కానీ ఆ పని మేము చేశాం

ఇద్దరు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మెటా ఇండియా అధిపతి అరుణ్ శ్రీనివాస్‌పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే మెటా ఇండియా హెడ్‌పై కేసు నమోదు చేసిన రెండు రోజులకే హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ వి.అరవింద్ బాబును బదిలీ చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాశంగా మారింది.ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో భేటీ అవుతున్నారు. బుధవారం ఉదయం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో సీఎం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పర్యావరణ అనుమతులు, అటవీ సంరక్షణ, ప్రజా ప్రాధాన్యత కలిగిన అభివృద్ధి ప్రాజెక్టులతో సహా తెలంగాణకు సంబంధించిన కీలక అంశాలకు సంబంధించిన వినతి పత్రం సమర్పించారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు తదితరులు పాల్గొన్నారు. మరికాసేపట్లో కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్?తో రేవంత్ రెడ్డి సమావేశం కాబోతున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి వివాదాలు, కాళేశ్వరం పునరుద్ధరణ అంశం నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

కేబినెట్ విస్తరణపై ఫోకస్?

కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం సీఎం కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలతోనూ సమావేశం కాబోతున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో మంత్రివర్గ విస్తరణ పూర్తి చేసిన అధిష్ఠానం ఇక తెలంగాణలోనూ కట్టబినెట్ విస్తరణ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే అన్ని చర్చలు, సంప్రదింపులు పూర్తి కావడంతో ఏఐసీసీ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యం అనే టాక్ రాష్ట్ర రాజకీయాల్లో వినిపిస్తోంది. అయితే ఆశావహులు అధికంగా ఉండటంతో అంసతృప్తులు పెరగకుండా ఉండేందుకు ఇన్నాళ్లు ఆగిన అధిష్టానం కర్ణాటక ఎక్స్ పీరియన్స్ తో ముందుకు వెళ్లాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో మంత్రి పదవులు దక్కని అసంతృప్త నేతలు రాజీనామాలకు సిద్ధం కాగా వాటిని వెంటనే ఆమోదిస్తామని పార్టీ హెచ్చరించింది. దీంతో అక్కడ పరిస్థితి సెట్ రైట్ అయిందనే టాక్ వినవస్తోంది. ఇదే ఫార్ములాతో తెలంగాణలోనూ మంత్రివర్గ విస్తరణను పూర్తి చేయబోతున్నారా? పార్టీ పెద్దలతో భేటీ అయితే అక్కడ రేవంత్ రెడ్డి ఏం చర్చించబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇవాళ పలువురు కేంద్రమంత్రులను సీఎం కలవనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారుఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎస్ఆర్వీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు.కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ భేటీ అయ్యారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని సీఆర్ పాటిల్‌ని కోరారు. 148 మీటర్ల ఎత్తు నిర్మాణానికి గతంలోనే ఆ రాష్ట్రం అంగీకరించిన విషయాన్ని సీఎం వివరించారు.150 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. 150 మీటర్లకు పెంచినా ముంపు 1000 హెక్టార్లలోపు ఉంటుందని తెలిపారు. తుమ్మిడిహెట్టి నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని వివరించారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ బందోబస్తుతోపాటు ఎక్కడికక్కడ సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా వాటర్ క్యాంప్స్ ఏర్పాటు చేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్స్, అంబులెన్స్‌లు ఏర్పాటు చేశారు.హైడ్రా పనితీరు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు. క్యూర్ పరిధిని క్యూర్ చేస్తూ చెరువులకు జీవం పోస్తోందన్నారు. 'ఉప్పల్ నల్ల చెరువుకు జలకళ, వర్షాలతో చెరువుకు భారీగా వరద నీరు' అంటూ హైడ్రా ట్వీట్ చేసింది. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ.. 'చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న మన హైదరాబాద్‌ను చూడటం నాకెంతో సంతృప్తినిచ్చింది.

# ప్రపంచ డిజిటల్ ఎకానమీలో ఏపీ యువత భాగస్వామ్యం కావాలి

ఆంధ్రప్రదేశ్ పట్ల ఐబీఎం చూపుతున్న నిరంతర నిబద్ధతను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఏఐ, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కోసం విశాఖపట్నాన్ని భారతదేశంలోని అగ్రగామి కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దడానికి ఐబీఎంతో కలిసి పనిచేయడానికి ఎదురు చూస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులకు మద్దతుగా..

ప్రపంచవ్యాప్తంగా కన్సల్టింగ్ సేవలు, ఏఐ ఫస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులకు మద్దతుగా ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలు, ప్రతిభావంతులైన మానవ వనరుల అభివృద్ధిపై సంస్థ కొనసాగిస్తున్న పెట్టుబడులకు ఇది మరో కీలక ముందడుగు కానుంది. ఈ సెంటర్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖాతాదారులకు కన్సల్టింగ్, సాంకేతిక సేవలను అందించనుంది. ఇందులో కృత్రిమ మేధస్సు , హైబ్రిడ్ క్లౌడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డేటా అండ్ అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కీలక రంగాల్లో సేవలు అందించనున్నారు. అదేవిధంగా ఏఐ ఆధారిత క్లౌడ్ ట్రాన్స్‌ఫర్మేషన్, ప్లాట్‌ఫార్మ్ ఇంజనీరింగ్, సర్వీస్ ఇంటిగ్రేషన్, క్వాలిటీ ఇంజనీరింగ్, యూజర్ ఎక్స్‌పీరియన్స్ సేవలకు ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్ ప్రధాన కేంద్రంగా పనిచేయనుంది.ఆంధ్రప్రదేశ్‌లో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' (టెట్) నేటి నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న టెట్ పరీక్షలను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.ఇచ్చిన హామీ ప్రకారమే జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ మేరకు తదుపరి డీఎస్సీ ప్రక్రియను కూడా పూర్తి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. అక్టోబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోందని చెప్పారు.ఇప్పటికే 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.సాగర నగరం విశాఖపట్నం క్రీడా రంగంలో మరో కీలక ముందడుగు పడింది. భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఏర్పాటు చేస్తున్న 'సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్' నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం శంకుస్థాపన చేశారు. అరిలోవ సమీపంలోని తోటగరువులో ఈ అకాడమీని నిర్మించనున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి లోకేశ్‌కు పీవీ సింధు, ఆమె కుటుంబ సభ్యులు, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం, పీవీ సింధు, క్రీడాశాఖ మంత్రితో కలిసి లోకేశ్ శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి, నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు.అనంతరం అకాడమీ భవన నమూనాను, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురానున్న అత్యాధునిక సౌకర్యాలను మంత్రి లోకేశ్ ఆసక్తిగా పరిశీలించారు. అకాడమీ లక్ష్యాలు, వసతుల గురించి సింధును అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టుపై రూపొందించిన ప్రత్యేక ఆడియో విజువల్ (ఏవీ) ప్రజెంటేషన్‌ను వీక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, శాప్ ఎండీ భరణి, గ్రీన్ కో ఎనర్జీ డైరెక్టర్ చలమలశెట్టి స్వాతి తదితరులు పాల్గొన్నారు.ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం ఏపీ అభివృద్ధికి నిరంతరం అందిస్తున్న సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతగానో దోహదపడుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నుల వాటాను విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో అందిన ఈ ఆర్థిక చేయూత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల అవుతుంది. అయితే, ఈసారి గడువుకు ముందే ఏపీకి అదనంగా రూ.4,597 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అదనపు పన్నుల వాటాను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. ఈ సహకారం రాష్ట్ర పురోగతికి గొప్పగా దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి అందిన ఈ అదనపు నిధులు, రాష్ట్రంలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు ఊతమిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ నూతనంగా నిర్మించిన 'భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

# బాబూ.. రైతుల ఆత్మహత్యలు కనిపించడం లేదా?

'చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు నష్టపోతున్నాయి. విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు. చంద్రబాబుది వెన్నుపోటు పార్టీ. చంద్రబాబు వల్ల ప్రజలకు బాధే మిగిలింది. 27 నెలల బాబు పాలనలో రైతులకు గిట్టుబాటు ధర లేదు. రాష్ట్రంలో రైతులు రోడ్డునపడ్డారు. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి కనబడటం లేదా?. బాధిత రైతు కుటుంబాలను కనీసం పరామర్శించలేదు.చంద్రబాబు పాలనలో రైతులు నష్టపోయారు. పొగాకుతో పాటు ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. పొగాకు రైతులు ఆందోళనలో ఉన్నారు. గిట్టుబాటు ధర రాక వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వ పెద్దలు పరామర్శించలేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో పొగాకు ధర రూ.289గా ఉంది. కానీ, ఇప్పుడు కేజీ పొగాకు ధర రూ.236 మాత్రమే పలుకుతోంది. కూటమి ఉత్తరాది ప్రాంతంలో టొబాకో బోర్డు 49.70 మిలియన్ కేజీల పొగాకును కొనుగోలు చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చినప్పటికీ 10 మిలియన్ కేజీలు (20% కంటే తక్కువ) మాత్రమే కొనుగోలు చేశారు. ?రాష్ట్రంలో ఈ సంవత్సరం 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి కాగా. ఇప్పటివరకు కేవలం 47.3 మిలియన్ కేజీలు (సుమారు 21%) మాత్రమే కొనుగోలు జరిగింది. ?వేలం కేంద్రాలలో 30% నుండి 40% వరకు పొగాకును రిజెక్ట్ చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి ప్రతి గ్రేడ్‌కు ప్రారంభ ధరను నిర్ణయించడం వల్ల కంపెనీల మధ్య పోటీ పెరిగి రైతులకు మంచి ధర లభించింది. రూ. 3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ. 7,800 కోట్ల మేర కొనుగోళ్లు చేపట్టాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రూ. 1 లక్ష వరకు సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. 84.66 లక్షల మంది రైతులకు రూ. 2,050 కోట్లు అందించాం. చంద్రబాబు వచ్చాక సున్నా వడ్డీ పథకం రద్దు చేశారు. రైతు భరోసా సాయంలో కూడా కోతలు పెట్టారు. చంద్రబాబు పాలన రైతులకు హానికరం. కూటమి ప్రభుత్వం దళారీతో రాజీ పడింది. దళారులు సిండికేటుగా మారి రైతుల పొట్టగొడుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఆదుకుంటాం' అని హామీ ఇచ్చారు. అంతకుముందు.. వైఎస్ జగన్‌తో దేవరపల్లి పొగాకు రైతులు తమ ఆవేదనను చెప్పుకున్నారు. గిట్టుబాటు ధర లేదని వాపోయిన పొగాకు రైతులు. కూటమి ప్రభుత్వం వచ్చాక నష్టపోయామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఎమ్మెల్యే, ఎంపీగానీ ఇక్కడికి రాలేదన్న రైతులు. 98 శాతం పొగాకును రూ.170కే కొంటున్నారు. మీరు వస్తున్నారని రూ.10 పెంచారు.వైఎస్సార్‌సీపీ హయాంలో లక్ష వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో రుణానికి వడ్డీ వసూలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు. కేజీ పొగాకుకు రూ.70 నష్టపోతున్నాం.

# నాకు 8 సెకన్‌లలో నిద్రపడుతుంది.

జూన్‌లో జరిగిన రాజ్యసభ ఎన్నికల తర్వాత తొలిసారిగా పార్లమెంటులో అడుగుపెట్టిన ఎంపీలలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా ఉన్నారు. వ్యక్తిగత ప్రవర్తన సహా రాజ్యసభలో ప్రతిపక్షాలతో ఎలా వ్యవహరించాలనే అంశాలపై వారికి మోదీ దిశానిర్దేశం చేశారు.వీలైనంత వరకు సభకే ఎక్కువ సమయం కేటాయించాలని, 100 శాతం అటెండెన్స్ ఉండేలా చూసుకోవాలని ఎన్డీయే ఎంపీలకు ప్రధాని సూచించారు. సొంత పార్టీ నేతల నుంచే కాకుండా ప్రతిపక్ష ఎంపీల నుంచి కూడా మంచి విషయాలను నేర్చుకోవాలని హితవుపలికారు. తన వ్యక్తిగత దినచర్య గురించి పలువురు ఎంపీలు అడుగగా ప్రధాని స్పందించారు. తాను నిద్రకు ఉపక్రమిస్తే ఎనిమిది సెకన్లలోపే నిద్ర పట్టేస్తుందని చెప్పారు. రోజుకు కేవలం మూడు గంటలు మాత్రమే నిద్రపోతానని తెలిపారు. జీవితంలో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే వర్తమానంలో జీవించడం ఎంతో ముఖ్యమని ప్రధాని అన్నారు. ఈ క్రమంలో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విదేశీ పర్యటనల గురించి మాట్లాడుతూ విమానం ఎక్కిన వెంటనే తాను వెళ్తున్న దేశం కాలమానానికి తగ్గట్టుగా గడియారంలో సమయాన్ని సర్దుబాటు చేసుకుంటానని ప్రధాని తెలిపారు. దానివల్ల ఏ దేశానికి వెళ్లినా ఎటువంటి ఇబ్బంది ఉండదని చెప్పారు.జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీస్పష్టం చేశారు. ప్రతి పౌరుడు వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఆర్టికల్స్ 370, 35(ఏ) రద్దుతో కొత్త అధ్యాయం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు.జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్నామని ప్రధాని వెల్లడించారు. విద్య, వైద్యం, క్రీడలు, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలు పెరిగాయని చెప్పుకొచ్చారు. మహిళలు, అణగారిన వర్గాలకు పూర్తిగా రాజ్యాంగ హక్కులు కల్పిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి నేడు. ఈ సందర్భంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు పెట్టారు

# సీజేపీ' రాజకీయ పార్టీగా మారబోదు..

ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన పార్టీ వ్యూహాత్మక సమావేశాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రజా సమస్యలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే ఓ బలమైన ప్రెజర్ గ్రూప్‌గానే సీజేపీ కొనసాగుతుందని అభిజిత్ దీప్కే ప్రకటించారు.అదేవిధంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత దేశంలో ఎక్కడ ఆందోళనలు, ఉద్యమాలు చేసినా వారికి సీజేపీ పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని అభిజిత్ దీప్కే హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థలోని లోపాలు, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలపై దేశవ్యాప్తంగా తమ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఫుల్ క్లారిటీ ఇచ్చారు. శాంతియుత నిరసనలు తెలిపే యువత, విద్యార్థులపై బలప్రయోగం చేయవద్దని, వారి డిమాండ్లను వినడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు దేశ సర్వోన్నత న్యాయస్థానం సూచించిందని అన్నారు. ఆ విషయాన్ని అధికారంలో ఉన్న నేతలు గుర్తెరిగి ప్రవర్తించాలని అభిజిత్ దీప్కే కామెంట్ చేశారు.నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహించిన కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) రాజకీయ ఆరంగేట్రంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ విషయమై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తాజాగా క్లారిటీ ఇచ్చారు. పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారే ఉద్దేశం తమకు లేదని బుధవారం స్పష్టం చేశారు. నేరుగా ఎన్నికల బరిలోకి దిగేకంటే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే ప్రెషర్ గ్రూప్‌గా కొనసాగుతామని పేర్కొన్నారు. మహారాష్ట్రలో తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతానికి సీజేపీ ప్రెషర్ గ్రూప్‌గా కొనసాగుతుంది. భారత్‌కు ఇలాంటి వాటి అవసరం ఉంది' అని అన్నారు.అంతకుముందు, సీజేపీ టాప్ నాయకత్వం ఛత్రపతి శంభాజీ నగర్‌లో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించింది. ఈ నేపథ్యంలో సీజేపీ రాజకీయ ఆరంగేట్రం చేయొచ్చన్న అంచనాలు వచ్చాయి. వీటిని ఖండిస్తూ దీప్కే తాజాగా వివరణ ఇచ్చారు. దేశవ్యాప్తంగా తమ జెన్ జీ మద్దతుదారుల సలహాలు తీసుకున్నాకే తమ దీర్ఘకాలిక ప్రణాళికపై చర్యలు తీసుకుంటామని దీప్కే గతంలో పలు సందర్భాల్లో చెప్పారు. మొదట ఆన్‌లైన్ ఉద్యమంగా ప్రారంభమైన సీజేపీ ఆ తరువాత పేపర్ లీక్‌పై న్యూఢిల్లీలో క్షేత్రస్థాయిలో నిరసనకు దిగిన విషయం తెలిసిందే.

## విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టుల ద్వారా రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. రూ.3.50 నుంచి రూ.4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు రాబట్టేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.బేసిటీ ప్రాజెక్ట్ యాంకర్ ప్రాజెక్టుగా పెట్టుకుని విశాఖపట్నం రీజియన్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సూక్ష్మస్థాయి ప్రణాళిక ద్వారా విశాఖపట్నం రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ ప్రాజెక్టు లక్ష్యమని స్పష్టం చేశారు. వీఈఆర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, టూరిజం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీలపై దృష్టి సారించాలని అన్నారు. మూలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకూ వీఈఆర్ అభివృద్ధిలో భాగంగా ఉండాలని సీఎం సూచించారువివిధ ప్రాజెక్టులను అనుసంధానించటం ద్వారా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రగతి సాధించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిధుల కన్వర్జెన్స్ ద్వారా వీఈఆర్ పరిధిలో అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు వీజీఎఫ్ స్కీంను అమలు చేయాలని తెలిపారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మదర్ ఫీడింగ్ రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల





**డోన్ టౌన్, ఆగస్టు05,(సీమ కిరణం న్యూస్):** డోన్ ఆర్టీసీ బస్టాండ్ లో చిన్నారులకు తల్లిపాలు అందించే తల్లుల కోసం ప్రత్యేక మదర్ ఫీడింగ్ రూమ్ను జనసేన పార్టీ కార్యకర్త మైకేల్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. ఈ గదిని స్థానిక ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైకేల్ మాట్లాడుతూ, ఒకసారి బహిరంగ ప్రదేశంలో ఓ తల్లి చిన్నారికి పాలిస్తున్న సమయంలో ఆమె పడిన ఇబ్బందిని చూసి మనసు కలచివేసిందన్నారు. అలాంటి పరిస్థితి మరే తల్లికి ఎదురుకాకూడదనే ఉద్దేశంతో ఈ గదిని నిర్మించినట్లు తెలిపారు. ప్రయాణికులైన తల్లులకు ఈ సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు ఆలమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేస్ట్ పిక్కర్స్‌కు ఉపాధి అవకాశాల కల్పనకు వాహనాల ప్రారంభం





**నెల్లూరు టౌన్, ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్) :** నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్స్‌కు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా 30 మంది వేస్ట్ పిక్కర్స్‌కు చెత్త సేకరణ వాహనాలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. విజయకుమార్ పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కాల్వపల్లి సహదేవయ్య మాట్లాడుతూ, నవజీవన్ సంస్థ గత 30 సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలో వేస్ట్ పిక్కర్స్ సంక్షేమం కోసం ఆరోగ్యం, విద్య, ఆర్థికాభివృద్ధి రంగాల్లో సేవలు అందిస్తోందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2,059 మంది వేస్ట్ పిక్కర్స్ అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాల్లో చీూఖఖీణజ సహకారంతో చేతితో పారిశుధ్య నిర్వహణ విధానం నుంచి యాంత్రిక పారిశుధ్య విధానానికి మార్పు తీసుకురావడంలో సంస్థ విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో వేస్ట్ పిక్కర్స్‌ను భాగస్వాములుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు విక్టోరియా, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ విజయ్ భాస్కర్, కోఆర్డినేటర్ పెంచలయ్య, సంస్థ ప్రతినిధులు,ా4 ప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్నూలు 4వ పట్టణ సీఐ విక్రమ సింహాను కలిసిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్.కే. నజీర్



**కర్నూలు క్రైమ్, ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్):** సీమకిరణం మరియు మహాజ్యోతి తెలుగు దినపత్రికల ప్రధాన సంపాదకులు సీనియర్ జర్నలిస్ట్ ఎస్.కే. నజీర్ కర్నూలు 4వ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విక్రమ సింహాను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ చేపడుతున్న శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు అందిస్తున్న సేవలు, పోలీసు--మీడియా సమన్వయం వంటి అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. ప్రజలకు వాస్తవాలను చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, పోలీసు శాఖ కూడా ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది. పోలీసు--మీడియా మధ్య పరస్పర సహకారం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## వేస్ట్ పిక్కర్స్ సంక్షేమం కోసం ఆరోగ్యం,విద్య, ఆర్థికాభివృద్ధి రంగాల్లో సేవలు అందిస్తున్నాం

-నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కాల్వపల్లి సహదేవయ్య

-వేస్ట్ పిక్కర్స్‌కు ఉపాధి అవకాశాల కల్పనకు వాహనాల ప్రారంభం



**నెల్లూరు, ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్):** నవజీవన్ సంస్థ గత 30 సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలో వేస్ట్ పిక్కర్స్ సంక్షేమం కోసం ఆరోగ్యం,విద్య, ఆర్థికాభివృద్ధి రంగాల్లో సేవలు అందిస్తోందని నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కాల్వపల్లి సహదేవయ్య పేర్కొన్నారు. నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్స్‌కు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా 30 మంది వేస్ట్ పిక్కర్స్‌కు చెత్త సేకరణ వాహనాలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. విజయకుమార్ పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కాల్వపల్లి సహదేవయ్య మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 2,059 మంది వేస్ట్ పిక్కర్స్ అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.అలాగే దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాల్లో (ఎన్ ఎస్ కె ఎఫ్ డిసి) సహకారంతో చేతితో పారిశుధ్య నిర్వహణ విధానం నుంచి యాంత్రిక పారిశుధ్య విధానానికి మార్పు తీసుకురావడంలో సంస్థ విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ ప్రక్రియలో వేస్ట్ పిక్కర్స్‌ను భాగస్వాములుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు విక్టోరియా,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ విజయ్ భాస్కర్,కోఆర్డినేటర్ పెంచలయ్య,సంస్థ ప్రతినిధులు,పి4 ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్సులు వసూళ్లు వేగవంతం చేయాలి

-కమిషనర్ వైఓ నందన్

-శానిటేషన్ విభాగంతో వారాంతపు సమీక్ష నిర్వహించిన కమిషనర్





**నెల్లూరు,ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్) :** ట్రేడ్ లైసెన్సులు వసూళ్లు వేగవంతం చేయాలని నగరంలో వ్యాపార లావాదేవీలు జరుగు షాపులను గుర్తించి.. వాటికి ట్రేడ్ లైసెన్సు లు విధించాలని సంబంధిత అధికారులకు కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ శానిటేషన్ విభాగంతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా శానిటేషన్ సిబ్బందిని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఈ - ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించుటకు అవసరమగు శానిటేషన్ విభాగము సేవలను ఉపయోగించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.నగరంలో ఎక్కడ బ్లాక్ స్పాట్లు లేకుండా చర్యలు చేపట్టి సదరు స్థానంలో గ్రీన్ స్పాట్ లుగా చేయాలని సిబ్బందికి సూచనలు జారీ చేశారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా కాలువలలో పూడికతీయుట పనులు చేపట్టి వర్షపు నీరు సాఫీగా పారుదల జరుగునట్లు పర్యవేక్షించాలని,జంక్షన్ల వద్ద చౌక్ పాయింట్లను గుర్తించి అక్కడ చెత్త నిలువకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దినేష్,వెటర్నరీ వైద్యులు మదన్ మోహన్, మలేరియా విభాగం డాక్టర్ జిజియా,శానిటరీ సూపర్వైజర్లు,శానిటరీ ఇన్స్పెక్టర్లు,సచివాలయ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

# చౌరస్తా రద్దీకి బైపాస్‌తో విముక్తి

ఆటంకాలను అధిగమించి విజయవంతంగా పూర్తి

రూ.1.55 కోట్లతో నూతన బైపాస్ రహదారి నిర్మాణం

ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్









**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్):** నగరంలోని బళ్ళారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనదారులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలనే లక్ష్యంతో నూతన బైపాస్ రహదారిని నిర్మించినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీ.జీ. భరత్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్, ఐపీఎస్‌తో కలిసి మంత్రి బైపాస్ రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలను దశలవారీగా చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే బుధవారపేట మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ పనులను విజయవంతంగా పూర్తి చేశామని, త్వరలో కిడ్స్ వరల్డ్ నుంచి కల్లూరు దర్వాజా వరకు రహదారి విస్తరణ పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ వైపు నుంచి బస్టాండ్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గం కల్పించేందుకు బళ్ళారి చౌరస్తాలోని ఆంజనేయస్వామి ఆలయం వెనుక భాగంలో రూ.1.55 కోట్ల వ్యయంతో బైపాస్ రహదారిని నిర్మించినట్లు మంత్రి తెలిపారు. ఏపీఎస్పీ 2వ బెటాలియన్ అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో అవసరమైన అనుమతులు త్వరితగతిన లభించాయని పేర్కొన్నారు. అనంతరం నగరపాలక సంస్థ పూర్తి స్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రహదారి నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాల అభివృద్ధి అత్యవసరమని, ఈ బైపాస్ రహదారి అందుబాటులోకి రావడంతో చౌరస్తా కూడలిలో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రజల ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుందని మంత్రి పేర్కొన్నారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ఇది తొలి కీలక అడుగు అని పేర్కొన్నారు. మంత్రి టీ.జీ. భరత్ చొరవతో పోలీసు శాఖ నుంచి అవసరమైన అనుమతులు త్వరితగతిన లభించాయని తెలిపారు. ఫిబ్రవరి నెలలో ప్రారంభమైన రహదారి నిర్మాణ పనులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణంలో భాగంగా రెండు దుకాణాలను తొలగించి, వాటిని మరోచోట పునర్నిర్మించినట్లు తెలిపారు. అలాగే గోశాల, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సాధారణ నిధుల నుంచి రూ.69.50 లక్షలు వెచ్చించామని చెప్పారు. రహదారి, ఇరువైపులా డ్రైనేజీ కాలువ నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.85 లక్షలు వెచ్చించినట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్పి బెటాలియన్ డిఎస్పీ మాహబూబ్ బాష, ఎస్ఈ రమణమూర్తి, ఏసిపి సిరిగిరి షబ్బం శాస్త్రి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ షాషవలి, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేసినందుకే.. ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నాం

-కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

-రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి,సంక్షేమం ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాళెం, ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్) :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసినందుకే.. నేడు ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నామని.. ఇంటింటికీ వెళ్లినప్పుడు ప్రభుత్వ పనితీరుకు ప్రజలే సర్టిఫికెట్ ఇస్తున్నారని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని కట్టుబడిపాళెం 1వ వార్డులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు.అంతకుముందు రూ.7.26 కోట్లతో పెద్దూరు,పురంధరపురం, రామచంద్రాపురం, కట్టుబడిపాళెం లేఅవుట్లు, వీకర్స్ సెక్షన్ కాలనీల్లో తాగునీటి సరఫరా పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన.. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు.స్థానికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామన్నారు.రాబోయే మూడేళ్లలో పరిష్కరించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కూటమి నాయకులంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో పాటు దాదాపు 99 శాతం వాగ్దానాలను రెండేళ్లలోనే అమలు చేశామని స్పష్టం చేశారు.వృద్ధులకు రూ.4 వేల పెన్షన్,దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు.తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,దీపం--2 కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఆటో సేవలో, మత్స్యకారుల సేవలో, అన్నా క్యాంటీన్లు వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు.మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించామని, త్వరలో మరో 2 నుంచి 3 వేల టీచర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు.కోవూరు నియోజకవర్గంలో బీపీసీఎల్,ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భారీ పరిశ్రమలు ఏర్పాటవుతుండటంతో స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోవూరు నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు గత 27 నెలల్లో రూ.10.50 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎ.ఎస్.పేట దర్గా మాజీ పీఠాదిపతిపై కలెక్టరుకు ఫిర్యాదు





**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, ఆగస్ట్ 5(సీమ కిరణం న్యూస్):** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎ.ఎస్.పేట (రహమతాబాద్)ఖాజానాయాబ్ రసూల్ దర్గా మాజీ పీఠాదిపతి అయిన హఫీజ్ పాషా ఆగడాలపై బుధవారం జె.పి.ఎఫ్.ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరు ఏకమై,జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా జె.పి.ఎఫ్.నేతలు మాట్లాడుతూ,తనపై ఉన్న ఆరోపణలకు సంబంధించి ఎ.ఎస్.పేట ప్రజా ప్రతినిధులు ఇచ్చిన విలేఖరుల సమావేశపు కథనాలను ప్రచురించిన ప్రధాన పత్రికల,టి.వి.చానళ్ళ విలేఖరులపై అన్యాయంగా, అక్రమంగా,తన నేరాలు బయటపడకుండా,ఎవరు కూడా తనపై వచ్చిన,ప్రజా ప్రతినిధులు చేసిన ఆరోపణలను ప్రచురించకుండా,చానళ్ళలో ప్రసారంచేయకుండా ఉండేలా నోటీసులు ఇచ్చి,విలేఖరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసారు.ఇటీవల ఓ దినపత్రిక విలేఖరి ప్రెస్ మీట్ కథనాన్ని ప్రచురించినందుకు అతనిపై 50 లక్షల రూపా యలు పరువు నష్ట దావా కట్టి,బహిరంగంగా క్షమాపనచేప్పాలని నోటీసు పంపించి,ఆ జర్నలిస్టు కుటుంబాన్ని వేధించడం మొదలు పెట్టాడని,ఇలాంటి చర్యలు ఇప్పటికైనా మాని, జర్నలిస్టుల స్వేచ్ఛను హరించే దుశ్చర్యలను మానుకోవాలని,లేని పక్షంలో రాష్ట్రం మొత్తం జర్నలిస్టు సంఘాలు ఏకమై,ఆ మాజీ పీఠాదిపతి అవినీతి,అక్రమ ఆగడాలపై పోరాటం సాగించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇందుకు స్పందించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడడమే తమ లక్ష్యమని,అన్యాయంగా ఎవరైనా సరే జర్నలిస్టులను ఇబ్బంది పెడితే చట్ట పరంగా చర్యలు తప్పవని,ఆ కోవలోనే జె.పి.ఎఫ్.ఇచ్చిన ఫిర్యాదుపై చర్యలు తీసుకునేలా (రహమతాబాద్)ఖాజానాయాబ్ రసూల్ దర్గా మాజీ పీఠాదిపతి అయిన హఫీజ్ పాషా ఆగడాలపై విచారణ చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమములో జె.పి.ఎఫ్.జర్నలిస్టు సంఘాల నేతలు,జర్నలిస్టులు,తదితరులు పాల్గొ న్నారు.

# స్మార్ట్ సిటీ దిశగా కర్నూలు అభివృద్ధి.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్

..ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నాం

..కర్నూలు నగరంలో ఘనంగా మంత్రి టీజీ భరత్ పుట్టినరోజు వేడుకలు











**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 05 (సీమకిరణం న్యూస్):** విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కర్నూలును అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. మంత్రి టీజీ భరత్ పుట్టినరోజు వేడుకలు కర్నూలులో ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన దేవాదాయశాఖ గోశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారపేటలో స్థానిక నాయకులు అబ్బాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

### ఎస్.ఏ.పీ క్యాంపు రోడ్డు ప్రారంభం..

బళ్ళారి చౌరస్తా వద్ద ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలు ఎస్.ఏ.పీ క్యాంపు మీదుగా కొత్త బస్టాండ్ వైపు మళ్లించేందుకు నూతనంగా ఏర్పాటుచేసిన రోడ్డును మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి అనంతరం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని స్మాట్ సిటీ చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోటిన్నర రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఇందుకు సహకరించిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన బర్త్డే వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆయన అభిమానులు తరలివచ్చి మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి టీజీ భరత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఆ తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో 2 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ మొక్కలు నాటారు. అనంతరం కంటి ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సిటీ స్క్వేర్ మాల్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం చల్లా కంపౌండ్‌లో ఆధార్ సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

# నగర చరిత్రకు నవ్య రూపం






156 ఏళ్ళ చారిత్రాత్మక కట్టడాలకు పూర్వ వైభవం
గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులు పూర్తి
పునః ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్

**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 05 (సీమకిరణం న్యూస్):** నగరంలోని పాతబస్తీలో 156 ఏళ్ల చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన గడియారం ఆసుపత్రి ఆధునికీకరణతో కొత్త శోభను సంతరించుకుంది. చారిత్రక వారసత్వానికి ఎలాంటి భంగం కలగకుండా, ఆధునిక వైద్య అవసరాలకు అనుగుణంగా చేపట్టిన ఆధునికీకరణ పనులతో ఈ కట్టడం పూర్వవైభవాన్ని తిరిగి పొందింది. వారసత్వ పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో క్రెడాయ్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో చేపట్టిన ఈ ఆధునికీకరణ నగర చరిత్రలో మరో కీలక ఘట్టంగా నిలవనుంది. బుధవారం రాత్రి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, క్రెడాయ్ సంస్థ ప్రతినిధులు అట్టహాసంగా ప్రారంభించారు. అదేవిధంగా మరో చారిత్రక కట్టడం కొండారెడ్డి బురుజు వద్దనున్న ఉద్యానవనంలో సందర్శకులకు వినోదాన్ని ఆస్వాదించేందుకు నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన ఔట్‌డోర్ ప్రొజెక్టర్ స్క్రీన్‌ను బుధవారం రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్ ప్రారంభించారు.



# మళ్లీ కల్లోలితం తెలంగాణ కకావికలం

రోజువారీ అలవాటులో భాగంగా సోమవారం దినపత్రిక చేతిలోకి తీసుకోగానే పతాకవార్తగా తుపాకుల మోత కంటపడింది. ఏటూరునాగారం అడవుల్లో ఏడుగురికాల్చివేత దుర్వార్తను చదవాల్సి రావడం బాధాకరం. పదేండ్ల కిందట ప్రతి ఉదయం మోసుకొచ్చే నెత్తుటి సమాచారమే మళ్లీ పునరావృతమైపోయింది. వినకూడని,కనకూడని, కలలో కూడా రాకూడదనుకునే రాజ్యం రాసే రక్త చరిత్రను, మళ్లీ తెలంగాణ చదువుకోవాల్సిన దుస్థితి దాపురించింది. పాత దుర్దినాలు మరిచి, పదేండ్ల పాటు ప్రగతి వార్తలకు అలవాటు పడిన సమాజం, ఏడాదిగా ప్రభుత్వం నోటి నుంచి జాలువారుతున్న అబద్ధాన్ని, విసురుతున్న చేతి వాటాన్ని, మోపుతున్న నిర్బంధాన్నిచవిచూస్తున్నది. ఏడాదిలోనే అంతటా అలజడి, అన్ని వర్గాల్లోనూ ఆందోళన అలుముకున్నది. రాష్ట్రాన్ని వెనక్కి నడిపిస్తూ, ప్రజలను నిర్బంధంలోకి నెడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ సాగిస్తున్న అమానవీయ పరిపాలనపై అందరిలో ఆవేదన నిండుకున్నది. రాష్ట్ర ఆవిర్భావానికి మునుపు ఎలాంటి భయానక భౌతిక పరిస్థితి తెలంగాణలో ఉండేదో, ఏడాదిగా అదే విధమైన గడ్డుకాలం అన్ని గడపల్లోకి వచ్చిపడింది. అలజడి, ఆందోళన, అణచివేత అంతటా మళ్లీ వర్ధిల్లుతున్నది. పల్లెల్లో ఇనుప బూట్ల కవాతు, లాఠీల కోలాటం, సంకెళ్ల సవ్వడి, తుపాకుల గర్జన మళ్లీ మామూలైపోయింది. అక్రమ అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్ల వార్తలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇప్పుడు తెలంగాణ నిప్పుల కుంపటిని నెత్తిన పెట్టుకొని దుఃఖిస్తున్నది. తెలంగాణకు మళ్లీ ఏ దుస్థితి రాకూడదనుకున్నామో, అదే విషమ పరిస్థితి రాష్ట్రమంతటా విస్తారమైపోయింది. శనివారం నాడు పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయానికి వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఆదివాసీలపై ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర సర్కార్ సాగిస్తున్న దారుణ దమనకాండకు వ్యతిరేకంగా, దేశ రాజధానిలో నిర్వహిస్తున్న సభకు విపక్ష పార్టీల మద్దతు కోరుతూ, తెలంగాణ భవన్‌కు వారొచ్చారు. ఆ సందర్భంగా కేంద్ర సర్కారే కాదు, రేవంత్‌రెడ్డి సర్కార్ కూడా హక్కుల హననంలో ఏడాదిలోనే ఎలా కర్కోటకంగా వ్యవహరిస్తున్నదో వారితో చర్చకు వచ్చింది. ఎన్నికలకు ముందు ఏడో గ్యారెంటీ పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసిన స్వేచ్ఛను, నేడు ఎలా చెరసాలల్లో ఖైదు చేస్తున్నారనే అంశంపై లోతైన చర్చే నడిచింది. ఇప్పుడు రాష్ట్రమే ఆంక్షల వలయంలో, నిర్బంధం నీడలో విలవిలలాడుతున్నది. ఈ వికారమైన మార్పును నిలువరించకపోతే, తెలంగాణ స్వాభావిక ఔన్నత్యం మసకబారిపోతుందని అందరం చర్చించుకున్నాం. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ ప్రగతి పోరులో, పరుగులో భాగంగా, ప్రభుత్వంలోని వ్యవస్థగత సంస్థల ఏమరుపాటుతో ఒకటో రెండో పొరపాట్లు దొర్లి ఉండవచ్చు. కానీ, వికాసానికి విరుద్ధంగా నేడు రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రయోగిస్తున్న దమనకాండ రాష్ట్రానికి ప్రమాదకరంగా మారిపోయింది. దేశంలో ప్రభుత్వాల పగ్గాలు వివిధ కారణాలతోనో, ప్రేరకాల ప్రభావ రీత్యానో రాజకీయ పార్టీల చేతులు మారడం సాధారణంగా జరిగేదే. కానీ, మారిన ప్రభుత్వం ఏ నమూనా నెత్తిన పెట్టుకొని నడుస్తున్నదనేది తొలి ఏడాది పాలనలో తేటతెల్లమైపోతుంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 2 రూపాయలకు కిలో బియ్యం, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, బలహీన వర్గాల సంక్షేమం లాంటి అనేక అభ్యుదయ పథకాలు అమలుపరిచిన ఎన్టీఆర్ సర్కార్ కూడా 1989 ఎన్నికల్లో ఓడిపోయింది.

## నిరుపేదలకు చీరలు,చిన్నారులకు దుస్తులు పంపిణీ



**వెల్దుర్తి, ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామంలోని నారాయణరెడ్డి కాలనీలో గుడారాలు వేసుకొని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు సత్యసాయి సేవా సంస్థ వెల్దుర్తి కన్వీనర్ సురేష్ యాదవ్ సహకారంతో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షుడు హరి సింహనాయుడు బుధవారం చీరలు, చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా హరి సింహం నాయుడు మాట్లాడుతూ సమాజంలో ఉన్న నిరుపేదలు, నిరాశ్రయులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాల ద్వారా అవసరమైన వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని హెల్ప్ అండ్ సేవా సంస్థ హరి సింహ నాయుడు పేర్కొన్నారు.

## ప్రజలతో మమేకమై పని చేయండి

-స్థానిక సంస్థల్లో కూటమి జెండా ఎగరవేయాలి
-ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు,ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్):** ప్రజలతో మమేకమై గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల్లో కూటమి జెండా ఎగరవేయాలి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దిశా నిర్దేశం చేశారు. వింజమూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వింజమూరు మండలంలోని బుక్కాపురం, ఏ.కిస్తీపురం మరియు రావిపాడు గ్రామ పంచాయతీల నాయకులు, కార్యకర్తలతో విడివిడిగా పంచాయతీ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల్లో నెలకొన్న స్థానిక సమస్యలు,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు,అభివృద్ధి పనుల పురోగతి,పార్టీ సంస్థాగత బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులతో సవివరంగా చర్చించారు. ప్రతి గ్రామంలో ప్రజలతో నిరంతర అనుబంధాన్ని కొనసాగిస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింతగా సంపాదించాలని సూచించారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి,స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు,ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

## సుప్రీం కోర్టుకు చేరిన ఆలుగడ్డ పంచాయితీ!

### అసలు మ్యాటర్ ఏంటంటే..




లేస్ చిప్స్ తయారీలో ఉపయోగించే ఖీూ 2027 బంగాళాదుంప రకంపై పెప్సికో, రైతుల మధ్య న్యాయ పోరు ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. ఈ కేసులో కార్పొరేట్ బ్రీడర్ హక్కులా? లేక రైతుల విత్తన హక్కులా? అనే కీలక అంశంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. లేస్ చిప్స్ తయారీలో ఉపయోగించే ప్రత్యేక బంగాళాదుంప రకం ఖీూ 2027 (ఖీజ5)పై న్యాయ వివాదం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. ఈ కేసు కేవలం ఒక బంగాళాదుంప రకం గురించే కాకుండా, కార్పొరేట్ సంస్థల మేథో సంపత్తి హక్కులు, రైతుల విత్తన హక్కులు మధ్య జరుగుతున్న కీలక పోరుగా మారింది. ఈ వివాదానికి కేంద్ర బిందువైన ఖీూ 2027 బంగాళాదుంప రకాన్ని చిప్స్, వేఫర్స్ తయారీ కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. ఇందులో తేమ శాతం తక్కువగా ఉండటంతో చిప్స్ కరకరలాడేలా తయారవుతాయి. అయితే ఇది సాధారణ వంట అవసరాల కోసం ఎక్కువగా ఉపయోగించే రకం కాదు. ఈ రకాన్ని తామే అభివృద్ధి చేశామని, మొక్కల రకాల పరిరక్షణ, రైతుల హక్కుల చట్టం 2001 ప్రకారం దీనిపై తమకే ప్రత్యేక హక్కులు ఉన్నాయని పెప్సికో వాదిస్తోంది. 2016లో పొందిన రిజిస్ట్రేషన్ ప్రకారం, ఈ రకాన్ని ఉత్పత్తి చేయడం, విక్రయించడం, మార్కెట్ చేయడం వంటి హక్కులు తమకే చెందుతాయని, అనుమతి లేకుండా ఎవరూ దీనిని సాగు చేయకూడదని కంపెనీ పేర్కొంది. అయితే రైతు సంఘాలు ఈ వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. సెక్షన్ 39(1)(అజ) ప్రకారం రైతులకు విత్తనాలను పండించడం, నిల్వ చేసుకోవడం, మార్పిడి చేసుకోవడం, విక్రయించడం వంటి హక్కులు చట్టబద్ధంగా ఉన్నాయని వారు చెబుతున్నారు. రైతులు వాటిని బ్రాండెడ్ విత్తనాలుగా విక్రయించనంత వరకు ఎలాంటి చట్ట ఉల్లంఘన జరగదని పిటిషనర్లు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పెప్సికో మాత్రం తాము సాధారణ చిన్న రైతులపై చర్యలు తీసుకోవడం లేదని స్పష్టం చేసింది. తమ అనుమతి లేకుండా ఈ రకాన్ని వాణిజ్యపరంగా సాగు చేసి ప్రత్యర్థి చిప్స్ కంపెనీలకు సరఫరా చేస్తున్న సందర్భాల్లో మాత్రమే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంది. ఈ కేసులో రైతు సంఘాలు మరో కీలక అంశాన్ని కూడా లేవనెత్తాయి. ఆహార పంటలపై కార్పొరేట్ సంస్థలకు పూర్తి నియంత్రణ ఇవ్వడం భారత వ్యవసాయ వ్యవస్థకు, రైతుల జీవనోపాధికి ప్రమాదకరమని వాదించాయి. మరోవైపు, కొత్త విత్తన రకాలను అభివృద్ధి చేసే సంస్థలకు చట్టబద్ధమైన రక్షణ అవసరమని పెప్సికో అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలో పెప్సికో బ్రీడర్ హక్కులకు ప్రాధాన్యం ఇవ్వాలా? లేక రైతుల విత్తన హక్కులను కాపాడాలా? అనే కీలక ప్రశ్నకు సుప్రీంకోర్టు తీర్పు భవిష్యత్తులో భారత వ్యవసాయం, విత్తన పరిశ్రమపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## ప్రతీ నెలా మీ అకౌంట్లోకి రూ.3 వేలు.. కేంద్రం నుంచి సూపర్ స్కీమ్.. ప్రతీఒక్కరూ చేరవచ్చు..

పోస్టాఫీస్ అనేక పొదుపు పథకాలను అందిస్తోంది. అందులో ఒక పథకం మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్. ఈ స్కీమ్ ద్వరా ప్రతీ నెలా డబ్బులు పొందవచ్చు. పిల్లల పేర్లపై కూడా ఈ అకౌంట్ తెరవొచ్చు. ఈ అకౌంట్ తెరం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పోస్ట్ ఆఫీస్ అనేక చిన్న పొదుపు పథకాలను అందుబాటులోకి తెచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ స్కీమ్స్ పెట్టుబడులకు చాలా సురక్షితమైనవిగా చెప్పవచ్చు. వీటిల్లో మీరు చేసే ఇన్వెస్ట్‌మెంట్లకు కేంద్రం గ్యారంటీ ఇస్తోంది. పోస్టాఫీసుల్లో అనేక మంచి పథకాలు ఉండగా.. అందులో ఒకటి పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్(్రూవీ×ూ ). పిల్లల కోసం డబ్బులు పొదుపు చేయాలకుకునే తల్లిదండ్రులకు కూడా ఇది మంచి పథకంగా చెప్పవచ్చు. అసలు ఈ పథకంలో ఎలా చేరాలి..? వడ్డీ రేటు ఎంత ఉంటుంది..? ఈ పథకం వల్ల ప్రయోజనాలు ఏంటి? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

## ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ ప్రవీణ్ విజయ్ కు జిల్లా ఎస్పీ ప్రశంస



**సీతారామపురం, ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్):** సీతారాంపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎం ప్రవీణ్ విజయ్ అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా వ్యవహరించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడినందుకు జిల్లా ఎస్పీ డా అజిత వేజెండ్ల ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, సమయస్ఫూర్తిని కొనియాడుతూ ప్రశంసాపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణే పోలీసుల ప్రధాన బాధ్యత అని,అంకితభావంతో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇలాంటి సేవలు ఇతర పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రశంసాపత్రం అందుకున్న కానిస్టేబుల్‌కు స్థానిక ఎస్ఐ వెంకట రాజేష్,సహచర పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## స్వచ్ఛ పాఠం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి



**వెల్దుర్తి జూలై 5 (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం స్వచ్ఛ పాఠం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీడీఓ పాల్గొని పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని విద్యార్థినులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణలో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకుని స్వచ్ఛమైన పాఠశాల, స్వచ్ఛమైన గ్రామ నిర్మాణానికి కృషి చేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ పంచాయతీ ఈవో రహమతుల్లా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు మరియు సంబంధిత అధికారులు మరియు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి సంఘ నాయకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి -- ఏఐఎస్ఎఫ్ డిమాండ్

పత్తికొండ సీఐ జయన్నను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్,
మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్‌ను పత్తికొండలనే ఏర్పాటు చేయాలి ఏఐఎస్ఎఫ్ విజ్ఞప్తి




**వెల్దుర్తి, ఆగస్టు 5 (సీమకిరణం న్యూస్ ) :** పత్తికొండ కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని, కంబాలపాడుకు తరలించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం వెల్దుర్తిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ వెల్దుర్తి మండల కార్యదర్శి సుధీర్ నాయుడు మాట్లాడుతూ, పత్తికొండ కేంద్రంలోనే మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుండగా, విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆరోపించారు. విద్యార్థి సంఘ నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, పత్తికొండ సీఐ జయన్నను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్‌ను పత్తికొండ కేంద్రంలోనే కొనసాగించాలని వారు మరోసారి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సందీప్, కార్తీక్, మనోజ్, రాముడు, తేజ తదితరులు పాల్గొన్నారు,

## తాగునీటి కొళాయి బకాయిలు ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా చెల్లించాలి

-రెవెన్యూ ఇన్స్పెక్టర్ సివిఎస్ కిరణ్



**నెల్లూరు,ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్ ):** తాగునీటి కొళాయి బకాయిలు ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా చెల్లించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సివిఎస్ కిరణ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు తాగునీటి కుళాయి పన్నులు బకాయిలు ఉన్న స్థానిక 38/2 సచివాలయం పరిధిలోని సోదన్ నగర్ ప్రాంతంలోని ఎమ్.విజయ్ కుమార్,బకాయి మొత్తం రూ 1,55,690/- లు, 36/2 సచివాలయం పరిధిలోని ఫతేఖాన్ పేట రావిచెట్టు సెంటర్ ప్రాంతంలోని బి.పిచ్చయ్య,బకాయి మొత్తం రూ.26,298/- లు ఉన్నందున రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి.వి.ఎస్ కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం కుళాయి కనెక్షన్లను తొలగించారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే



**డోన్ టౌన్, ఆగస్టు 05,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో ఒక్కరికి మద్యం సేవించి వాహనం నడిపిన వారికి జైలు శిక్ష జరిమానా విధించడం జరిగింది. డోన్ రూరల్ స్టేషన్ సీ.ఐ రాకేష్ ప్రకటనలో తెలియజేశారు. డోన్ కోర్టులోమెజిస్ట్రేట్ ఎస్. నూరుల్లా విచారణకు వచ్చిన డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఒకటి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు రెస్పాండెన్స్ అయిన. వై. చౌడప్ప ప్యాపిలి గ్రామం అనుతనకి రెండు రోజులు జైలు శిక్ష విధించారు.మద్యం సేవించి వాహనాలు నడపటం ఒక తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలకు డ్రైవరు ప్రాణాలతో పాటు అమాయక ప్రజలు ప్రాణాలను కూడా ప్రమాదంలోనికి నేడతాయి. ఎవరు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించిన వారిపై తక్షణ మే కేసులు నమోదు చేసి, కోర్టు ముందు హాజరపరుస్తారు. మద్యం తాగి వాహనం నడపడం వలన భారీ జరిమానాలు, జైలు శిక్ష తప్పవు. రోడ్డు ప్రమాదాలు పెరగకుండా ఉండాలంటే ప్రజలందరూ చట్టాన్ని కచ్చితంగా పాటించాలి. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారి పై డోన్ టౌన్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం ఎలాంటి వెనుకడుగు వేయరు. ప్రజలందరూ తమ ప్రాణాల రక్షణ కోసం ఇతరుల ప్రాణాల రక్షణ కోసం మద్యం సేవించి వాహనాలు నడపరాదని గట్టిగా హెచ్చరిస్తున్నాము.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల కళాశాలలో మొక్కలు నాటిన ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి



**వెల్దుర్తి, ఆగస్టు 05, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల కళాశాలలో బుధవారం యూహెచ్‌డీ మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమైన పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని పెంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో కలిసి కళాశాల ప్రాంగణంలో పలు రకాల నీడ, పండ్ల మొక్కలను నాటారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భావితరాలకు అందించవచ్చని ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com